సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం : సిఐటియు

గజ్వేల్, జనవరి 9 (ప్రభాతవార్త): బిల్కీస్ భానో కేసులో 11 మంది దోషుల శిక్ష కాలాన్ని తగ్గిస్తూ గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న చట్ట విరుద్ధమైన నిర్ణయాన్ని రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సిఐటియు స్వాగతిస్తుందని సిఐటియు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి అన్నారు. 2002 సంవత్సరంలో గుజరాత్‌లో జరిగిన మారణహోమం సమయంలో గర్భవతి అయిన బిల్కీస్ భానోపైన ఆమె కుటుంబ సభ్యులపైన సామూహిక లైంగిక దాడికి పాల్పడి 14 మందిని మూకుమ్మడిగా చంపేసిన కేసులో యావజ్జీవ శిక్ష పడిన 11 మంది దోషులను గుజరాత్ ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదిస్తూ శిక్ష కాలాన్ని తగ్గించి ముందస్తుగానే విడుదల చేసింది. వీరిని విడుదల చేయగానే జైలు శిక్ష పూర్తి కాకుండానే 14 ఏళ్ళకే దోషులను గుజరాత్ ప్రభుత్వం విడుదల చేయడాన్ని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు ఖండించారని వీరి విడుదలను బిల్కీస్ భానో సుప్రీంకోర్టులో సవాలు చేయడంతో క్షమాభిక్షను రద్దు చేస్తూ వారిని రెండు వారాల్లో జైలుకు వెళ్ళి లొంగిపోవాలని సుప్రీంకోర్టు తీర్పులో ఆదేశించడంతో న్యాయం గెలిచిందని మహిళా లోకం హర్షం వ్యక్తం చేస్తుందని అన్నారు. అధికార బలంతో నేరస్తులు తప్పించుకోలేరని ఈ తీర్పుతో రుజువైందని అన్నారు.

బిల్కిస్ భాను కేసుతో న్యాయ స్థానాలపై గౌరవం పెరిగింది

దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రభాను

కొండపాక, జనవరి 9, ప్రభాతవార్త : బిల్కిస్ భాను కేసులో సుప్రీంకోర్టు తీర్పుతో సామాన్య ప్రజలకు న్యాయస్థానాలపై మరింత గౌరవం పెరిగిందని దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాకీ చంద్రభాను అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుతో ఇండియాలో ఎప్పటికైన న్యాయమే గెలుస్తుందని తేలిపోయిందన్నారు. గుజరాత్‌లో 2002లో జరిగిన గోద్రా రైలు దహనకాండ అనంతరం జరిగిన మతఘర్షణలు చెలరేగడం తెలిసిందేన్నారు. ఐదు నెలల గర్భిణి 21 సంవత్సరాల బిల్‌కిస్స్ దుండగుల సామూహిక అత్మాచారానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఆమె మూడు సంవత్సరాల కూతురితో పాటు కుటుంబానికి చెందిన ఎడుగురిని హత్య చేసి పాశవిక అనందాన్ని పొందారన్నారు. ఈ కేసులో 11 మందిని జీవిత ఖైదు చేస్తు 2008లో కోర్టు తీర్పు వెలువరించిందని తెలిపారు. కోరు ఈ కేసున్ను పరిశీలించాలని అదేశించడంతో ఇదే అదనుగా భావించిన గుజరాత్ ప్రభుత్వం కమిటీని వేసి 11 మందిని రెమిషన్ మంజూరి చేసి 2022 ఆగస్టు 15న వారందరిని విడుదల చేశారని మండి పడ్డారు. ఎప్పటికైన న్యాయమే గెలుస్తుందనడానికి ఇదే ఉదాహరణ అన్నారు

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

సిఎం రేవంత్‌రెడ్డి కార్యకర్తలకు, నేతలకు సూచన

సిఎం రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న పూజల హరికృష్ణ

సిద్దిపేట రూరల్, జనవరి 9, ప్రభాతవార్త : రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించినట్లు సిద్దిపేట నియోజకవర్గం పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ తెలిపారు. హైదారాబాద్‌లో మంగళవారం ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎమ్మెల్యేలుగా పోటీచేసిన అభ్యర్థులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుపై ప్రత్యేక దృష్టిసారించాలని సిఎం సూచించనట్లు తెలిపారు. అలాగే స్థానికసంస్థల ఎన్నికల్లో సైతం పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషిచేయాలన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు కమిటీలు వేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సిఎం సూచించినట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీల పథకాలు అర్హులకు అందేలా చూడాలని సిఎం సూచించినట్లు తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చే ప్రతి అదేశాన్ని తూచతప్పకుండా పాటిస్తామని పూజల హరికృష్ణ తెలిపారు.

మెదక్ ఎంపి స్థానం గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి

సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందిస్తున్న దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి శ్రీనివాస్‌రెడ్డి

తొగుట, జనవరి 9, ప్రభాతవార్త : రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఉమ్మడి మెదక్‌జిల్లాలో రెండు స్థానాలు గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హైదారాబాద్‌లో మంగళవారం సిఎం రేవంత్‌రెడ్డి జిల్లా మంత్రి దామోదర రాజనరసింహతో కలిసి మెదక్ జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించగా సిఎం రేవంత్‌రెడ్డిని పుష్పగుచ్చం అందజేసి అభినందలు తెలపడంతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మెదక్ ఉమ్మడి జిల్లాలోగల ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జిలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా బాధ్యత తీసుకోవాలని సిఎం సూచించినట్లు తెలిపారు. నియోజకవర్గాలకు అవసరం అయ్యే అభివృద్ధి పనులను తన దృష్టికి తేవాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి అదేశాలమేరకు దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్దిదారునికి సంక్షేమపథకాలు అందేలా కృషిచేయాలని సిఎం సూచించారని చెప్పారు.

జాతీయస్థాయి పోటీలకు మెరీడియన్ విద్యార్థి ఎంపిక

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని సన్మానిస్తున్న దృశ్యం

సిద్దిపేట అర్బన్, జనవరి 9, ప్రభాతవార్త : 19 నేషనల్ అంతర్ జిల్లాల జూనియర్ అథ్లెటిక్ మీట్ ఆధ్వర్యంలో ఈనెల 16 నుంచి 19 వరకు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో నిర్వహించే షార్ట్ పోటీలకు మెరీడియన్ పాఠశాల విద్యార్థి ఎస్.సరిచందన అండర్-16 కేటగిరీలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేందర్ రెడ్డి, సౌజన్య మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలన్నారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు దేవేందర్‌రెడ్డి, రాజా వెంకటరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ రాజేందర్‌రెడ్డి, సౌజన్యలు అభినందించి విద్యార్థులకు మెమోంటోలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంజెఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా రామస్వామి

గజ్వేల్ టౌన్, జనవరి 9 (ప్రభాతవార్త): ఎంజెఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా గుర్జకుంట రామస్వామిని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం సిద్దిపేటలో జరిగిన కార్యక్రమంలో ఎంజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా కనకయ్య, ఉపాధ్యక్షులుగా రాజు, శివదాసు, కోశాధికారిగా మస్కూరి స్వామి, సహాయ కార్యదర్శులుగా మస్కూరి జహంగీర్, రాజులను ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణమాదిగ సారధ్యంలో ఎంజెఎఫ్ పనిచేస్తుందని తెలిపారు. సిద్దిపేట జిల్లా ఎంజెఎఫ్ అధ్యక్షుడు రామస్వామి మాట్లాడుతూ మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షునిగా తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్, రాష్ట్ర కార్యదర్శి రవీందర్, సహాయ కార్యదర్శి మరాటి కృష్ణమూర్తి, ఉమ్మడి మెదక్ జిల్లా కో-ఆర్డినేటర్ డి.అశోక్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు శ్యామ్, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు దశరథ తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై అహర్నిశలు కృషి చేస్తానన్నారు.

ఎంజెఎఫ్ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సన్మానిస్తున్న దృశ్యం

సిద్దిపేట జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేవవలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ, హాజరైన సభ్యులు

సివిల్ సప్లైయి డిఎం అవకతవకలపై వాడీవేడిగా చర్చ

ఫిర్యాదు చేసినా పట్టించుకోని డిఎం తీరుపై సభ్యుడి ఆగ్రహం

లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం కలెక్టర్

గత ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులు కొనసాగించాలి

సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఏకగ్రీవ తీర్మానాలు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

జిల్లాలో సివిల్ సప్లైయి డిఎంగా పనిచేస్తున్న హరీష్ అవినీతికి పాల్పడుతూ.. ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మద్దూరు జడ్పీటిసి సభ్యులు గిరికొండల్‌రెడ్డి అధికారి పనితీరుపై తీవ్రస్థాయిలో మండి పడ్డారు. సిద్దిపేట జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ అధ్యక్షతన మంగళవారం జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గిరికొండల్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రేషన్ బియ్యం అక్రమంగా తరలిపోతున్నాయని మిల్లులలో రీ సైక్లింగ్ చేస్తున్నారని, ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. హరీష్ కొన్నేళ్ల నుంచి జిల్లాలో సివిల్ సప్లైయి ఇంచార్జి అధికారిగా, డిఎంగా పనిచేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీంతో వెంటనే జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ స్పందిస్తూ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు జడ్పీ ఈసీవో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంపై సరైన సమాచారం ఇవ్వకపోవడంతోనే మంత్రి హాజరు కాలేదని అధికారులు తమ పనితీరు మార్చుకోవాలని సూచించారు. రెండేళ్ల క్రితం గొర్రెల యూనిట్ల కు డిడిలు చెల్లించినా నేటికీ పంపిణీకాలేదని, గొర్రెలకాపారులు గొర్రెల యూనిట్ల కోసం బంగారం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి డిడిలు కట్టిన నేటికి యూనిట్లు పంపిణీ చేయలేదని గత ప్రభుత్వం గొర్రెల కాపారుల ఆర్థిక అభివృద్ధికి కోసం అమలుచేసిన గొర్రెల యూనిట్ల పథకాన్ని తిరిగి అమలు చేయాలని వర్గల్ జడ్పీటిసి సభ్యులు బాలమల్లు యాదవ్ తీర్మానం ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అలాగే దళిత, బీసీ బంధు, గృహలక్ష్మీ పథకాలను సైతం కొనసాగించాలని సభ తీర్మానం చేసి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. చిన్నకోడూరు ఎంపిపి కూర మాణిక్యరెడ్డి మాట్లాడుతూ రంగనాయసాగర్ ద్వారా రైతులకు సాగునీటిని విడుదల చేయాలని, లేకుంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పలు అభివృద్ధి పనులను నిలిపి వేయకుండా కొనసాగించాలని సమావేశం తీర్మానం చేసింది. జిల్లాలో కొనసాగుతున్న జాతీయ రహదారుల పనుల్లో పూర్తిగా నాణ్యత లోపిస్తుందని నాణ్యత లోపించకుండా పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని సంబంధితశాఖ అధికారులకు జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ, దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి సూచించారు. సిద్దిపేట ప్రభుత్వ అసు పత్రిలో చాలా గోల్‌మాల్ జరుగుతుందని నాణ్యమైన భోజనం, మందులు అందించడంలేదని ఆసుపత్రి సూపరింటెండె ంట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియ మాకాల్లో ఏజెన్సీతో కలిసి అవినీతికి పాల్పడుతున్నా రని సభ్యులు గిరికొండల్‌రెడ్డి ఆరోపించారు. కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో ఈ ఏడు మంచి ఫలితాలు సాధించి రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలిపేలా విద్యాశాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ సూచించారు. దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి తది తరులు మాట్లాడారు. కాగా వివిధశాఖల జిల్లా స్థాయి అధికారులు తమ తమ శాఖల ప్రగతి నివేదికలను సమావేశంలో విన్నవించారు. సమావేశంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, జడ్పీ సీఈవో రమేష్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

చెన్నాయిపల్లిలో వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

చిన్నశంకరంపేట, జనవరి 9, ప్రభాతవార్త: మిషన్ భగీరథ నీరు 20 రోజులుగా వృధాగా పోతున్నా పట్టించుకునేవారే లేరు. మండల పరిధి చెన్నాయిపల్లి ప్రధాన రహదారిపై నుంచి దమ్ము చక్రాలు పోవడంతో భగీరథ పైప్ లైన్ పగిలి నీరు వృధాగా పోతున్నాయి. ఈ రహదారి వెంట నిత్యం వాహనాలు వెళ్తుంటాయి. స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి, గ్రామాధికారుల దృష్టికి తిసుకెళ్లినా ఎవరూ స్పందించడం లేదని గ్రామస్థులు తెలిపారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా నీటి వృధాను అరికట్టాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

ఘనంగా శ్రీరేణుక ఎల్లమ్మకు బోనాలు

నర్సాపూర్, జనవరి 9, ప్రభాతవార్త: మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో మంగళవారం బిజెపి రాష్ట్ర నాయకులు, నర్సాపూర్ ఇన్‌చార్జీ వాల్దస్ రాధా మల్లేష్‌గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో శ్రీరేణుక ఎల్లమ్మదేవికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీరేణుక ఎల్లమ్మ దేవికి ఘనంగా బోనాలను ఊరేగించి ఒడి బియ్యంను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను చల్లంగా చూడాలని, సుఖసంతోషాలతో ఎల్లప్పుడు ఉంచాలని శ్రీరేణుక ఎల్లమ్మదేవిని వేడుకున్నారు. హాజరైన భక్తులకు తీర ప్రసాదాలను వితరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో అరవింద్‌గౌడ్, సాయిగౌడ్, అనిల్‌గౌడ్, రాములుగౌడ్, సత్యనారాయణగౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరేణుక ఎల్లమ్మదేవికి బోనాలను ఊరేగిస్తున్న మహిళలు

నేటితో ముగుస్తున్న గడువు

చిన్నశంకరంపేట, జనవరి 9,ప్రభాతవార్త: వాహనాలపై ఉన్న పెండింగ్ చలనాలు చెల్లించడానికి నేటితో గడువు ముగియనున్నట్లు ఎస్ఐ నారాయణ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చలానాలపై రాయితీని సద్వినియోగం చేసుకోని వాహనాలపై ఉన్న చలాన్‌లను చెల్లించాలని ఆయన సూచించారు. మీ సేవ, పేటీఎం, టీ వ్యాలేట్, నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లింపులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. బైక్‌లు,ఆటోలు 80శాతం, నాలుగు చక్రాల వాహనాలకు 60 శాతం, ఆర్టీసీ బస్సులు,తోపుడు బండ్లపై 90 శాతం, భారీ వాహనాలపై 50 శాతం రాయితీని ప్రభుత్వం ప్రకటించింది. ద్విచక్రవాహన చోదకులు హెల్మెట్ ధరించకుండా వెళ్తున్నారని, రొడ్డు బద్రతా నియమాలను పాటించాలన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన ఆవుల రాజిరెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినికి కలిసి పుష్పగుచ్చాన్ని అందిస్తున్న రాష్ట్ర పిసిసి ప్రదాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి

నర్సాపూర్, జనవరి 9, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆవుల రాజిరెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డికి ఆవుల రాజిరెడ్డి పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోకవర్గానికి నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని కోరారు. రానున్న ఎంపి ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేసి మెదక్ ఎంపి సీటును కైవసం చేసుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ చలాన్‌లపై రాయితీని పొందండి : ఎస్ఐ

పుల్కల్, జనవరి 9, ప్రభాతవార్త: వాహనాలపై పెండింగ్‌లో ఉన్న చలాన్‌లపై వాహనదారులు ఈ నెల 10వ తేదీలోగా చెల్లిస్తే రాయితీ అందుకునే అవకాశం ఉందని ఎస్ఐ క్రాంతికుమార్ సూచించారు. బుధవారంతో ముగియనున్న చలాన్‌లపై రాయితీని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ద్విచక్ర వాహనాలపై 80శాతం, కారు, లారీలకు 70 శాతం, ఆర్టీసి బస్సులకు 90 శాతం రాయితీ అందుకునే అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో రాయితీపై ప్రచారం నిర్వహించి వాహన దారులు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఎస్సై క్రాంతి కుమార్ సూచించారు.

ఘనంగా శ్రీ మల్లన్న జాతర ఉత్సవాలు

ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్, జనవరి 9, ప్రభాతవార్త:

మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో రెండు రోజులుగా శ్రీమల్లన్న జాతర ఉత్సవాలను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు మంగళవారం ఎమ్మెల్యే సునీతారెడ్డి సందర్శించారు. అనంతరం శ్రీమల్లన్నస్వామికి ఆమె ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నారాయణపూర్ గ్రామ సర్పంచ్ మహ్మద్ ఇస్రత్‌పాతీమా అబుబాయ్ ఎమ్మెల్యే సునీతారెడ్డిని శాలూవాతో సన్మానించారు. ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే మల్లన్న జాతరను గ్రామస్తులు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో చల్లంగా చూడాలని మల్లన్న స్వామిని ఎమ్మెల్యే సునీతారెడ్డి వేడుకున్నారు. ఇదిలా వుండగా నారాయణపూర్‌లో నిర్వహిస్తున్న శ్రీమల్లన్న జాతరఉత్సవాలకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ. ఆవుల రాజిరెడ్డి పాల్గొని పూజలు చేశారు. అనంతరం హాజరైన వారందరికి తీర్థ ప్రసాదాలను పంచి పెట్టారు.

ఈ జాతర ఉత్సవాల్లో భాగంగా గంగకు వెళ్లుట, దేవుని లగ్గం, బోనాలు, బండ్ల ఊరే గింపు, బండిశిడి తిరుగుట వంటి కార్యక్రమాలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో ఒగ్గు పూజారులు గొల్ల సత్తయ్యయాదవ్, వీరయ్యయాదవ్, శ్రీశైలంయాదవ్, అర్జున్‌యాదవ్, కిషన్ యాదవ్, మాణయ్యయాదవ్, నర్సింలు యాదవ్, మాజీసర్పంచ్ శ్రీరామాగౌడ్, ఉప సర్పంచ్ దుర్గాగౌడ్ గ్రామ నాయకులు రోటం పెంటయ్య, రోటం పెద్దులు, ఎడ్ల అశోక్, అశోక్ పటేల్, ఎడ్ల పోచయ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సునీతారెడ్డిని శాలువాతో సన్మానిస్తున్న సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ ఫాతీమా అబుబాయ్

సైన్స్ ఫెయిర్‌ను సందర్శించిన జిల్లా ఎస్‌పి

సంగారెడ్డిలో జిల్లా సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శనలను

సంగారెడ్డి టౌన్, జనవరి 9, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆంథోని హైస్కూల్‌లో కొనసాగుతున్న జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలను మంగళవారం జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి పరిశీలించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను ఎస్‌పి ఆసక్తిగా తిలకిస్తూ విద్యార్థుల వివరణలను ఓపిగా విన్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్‌ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని ప్రేరేపించినప్పుడే వారు తమ ఆలోచనలకు పదును పెట్టగలగుతారన్నారు. సైన్స్ అభివృద్ధి చెందని రోజుల్లో సమాచారాన్ని తెలుసుకునేందుకు వ్యయ ప్రయాసాలకు గురికావాల్సి వచ్చేందని, నేడు ఇంట్లో కూర్చుని ప్రపంచంలోని సమాచారాన్ని సెల్‌ఫోన్ల ద్వారా తెలుసుకుంటున్నామన్నారు. వైద్య ఆరోగ్యపరంగా మంచి టెక్నాలజీని ఎదిపుచ్చుకుని వివిధ రకాల వ్యాధులకు వ్యాక్సిన్‌లను కనుగొనడం జరిగిందని గుర్తు చేశారు. వ్యవసాయ పరంగా అధిక దిగుబడి సాధించేందుకు మేలురకమైన వంగడాలను తయారు చేస్తున్నారన్నారు. సైన్స్, టెక్నాలజీలో మార్పులు తేవడానికి శాస్త్రవేత్తల కృషి అమోఘమని కొనియాడారు. కార్యక్రమంలో సంగారెడ్డి డిఎస్‌పి రమేష్‌కుమార్, యస్‌బి ఇన్స్‌పెక్టర్ శివలింగం, విజయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

న్యాయమూర్తి హనుమంతరావు

మాట్లాడుతున్న న్యాయమూర్తి హనుమంతరావు

సంగారెడ్డి టౌన్, జనవరి 9, ప్రభాతవార్త: మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి జె.హనుమంతరావు అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధానన్యాయమూర్తి కె.ప్రభాకర్‌రావు సూచనల మేరకు మంగళవారం స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హనుమంతరావు మాట్లాడుతూ గృహ హింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోస్కో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగహన పొందాలని మహిళలకు సూచించారు. స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ అందిస్తున్న ఉచితశిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని సూచించారు. ఇంకొకరిపై ఆధారపడకుండా స్వయంగా ఉన్నతంగా ఎదిగేందుకు కృషిచేయాలన్నారు. మహిళలకు న్యాయపరమైన విషయాలల్లో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని, సంగారెడ్డిలోని న్యాయసేవాధికార సంస్థకార్యాలయం మహిళలకు సేవలందిం చేందుకు సిద్దంగా ఉందన్నారు. కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ వంగా ప్రసాద్‌రావు ఉన్నారు.

నత్నాయపల్లిలో అయోధ్య రాముని అక్షింతల పంపిణీ

నర్సాపూర్, జనవరి 9, ప్రభాతవార్త: మండలపరిధిలోని నత్నాయపల్లి గ్రామంలో అయోధ్య రాముని అక్షింతలు ఇంటింటికి పంపిణీ చేశారు. బిజెపి మండల అధ్యక్షుడు నీలి నాగేశ్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి అయోధ్య రామమందిరం నుండి వచ్చిన అక్షింతలను గ్రామంలో ఊరేగించారు. అనంతరం ఇంటింటికి తిరిగి అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సాయమ్మ సత్యనారాయణ, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నత్నాయపల్లిలో అయోధ్య రాముని అక్షింతలను ఊరేగిస్తున్న బిజెపి మండల అధ్యక్షులు నీలినాగేశ్ తదితరులు

కల్వర్టును ఢీకొన్న కారు..యువకుడి మృతి

మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

బెజ్జంకి, జనవరి 9, ప్రభాతవార్త : కారు అదుపు తప్పి కల్వర్టును ఢీకొట్టడంతో యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ

సంక్రాంతికి సొంత ఊళ్లకు

ఖైరతాబాద్, జనవరి 9 ప్రభాతవార్త: సంక్రాంతి పర్వ దినమైన పండుగకు సొంత ఊళ్లకు వెళ్లేందుకు సిద్ధమ వుతున్నారు. విద్యార్థులకు ఈ నెల 12 నుంచి 17 వరకు సెలవులు రావడంతో కుటుంబ సమేతంగా సొంత బోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సొంత ఊళ్లలో అధిక ప్రాధాన్యత ఉంటుందని వారు అంటున్నారు. ఊళ్లలో ఖాళీ ప్రదేశాలు, పచ్చగా ఉండే వాతావరణం తదితర వంటివి బాగుంటాయని సొంత ఊళ్లకు పయనం అయ్యే వారు చెబుతున్నారు. యువత, మహిళలు ఎంతో జోష్‌గా పతంగులు ఎగురవేయడం, పోటీలు పడడం వంటివి ఉంటాయం టున్నారు. సంక్రాంతి పండుగను సొంతూళ్లలో ఎవరి పని వారిదన్నట్లు మూడు రోజుల పాటు సంతోషంగా గడుపనున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

బేగంబజార్, జనవరి 9 ప్రభాతవార్త: తెలంగాణ నాన్ గజిటెడ్ వాణిజ్య పన్నులశాఖ కేంద్ర సంఘం ఆధ్వర్యంలో అబిడ్స్ డివిజన్ రూపొందించిన క్యాలెండర్‌ను వాణిజ్య పన్నులశాఖ జాయింట్ కమీషనర్ లావణ్య ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టి.సి.టి.ఎన్.జి.ఓ.సి.ఎ రాష్ట్ర అధ్యక్షులు రావుల ప్రదీప్‌కుమార్‌రెడి ్డ,ప్రధాన కార్యదర్శి మహ్మద్ రహమత్‌అలీ,అబిడ్స్ డివిజన్ అధ్యక్షులు సయ్యద్‌ఖాన్, కార్యదర్శి బషీరుద్దీన్‌ఖాద్రీ,సహా అధ్యక్షులు రంగస్వామి, కోశాధికారి బెనర్జీ,రాష్ట్ర సహా అధ్యక్షులు హరిప్రసాద్,కోశాధికారి దేవులపల్లి శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షులు మధు, ప్రభాకర్,శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్, జనవరి 9, ప్రభాతవార్త : కొత్తగా ప్రతిపాదించిన గోకుల్ నిర్మాణ ఫీడర్‌పై స్తంభాల ఏర్పాటు కోసం 11 కెవి వెంకటసాయి ఫీడర్, 33/11 కెవి నిజాంపేట ఎస్ఎస్ నుండి వెలువడే 11 కెవి భవ్యాస్ ఫీడర్‌లపై నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు నిజాంపేట్ విద్యుత్ ఏఈ తెలిపారు.

సిఎంకు ఆహ్వాన పత్రిక

ఎస్.సి.ఆర్.ఎంప్లాయిస్ సంఘ్ సమావేశానికి హాజరు కావాలని సిఎం రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న నేతలు భరణి భానుప్రసాద్, ఆదం సంతోష్ తదితరులు

కంటోన్మెంట్,జనవరి 9 ప్రభాతవార్త: దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలో ఈ నెల 17,18 తేదీలో ్ల నిర్వహించనున్న జనరల్ బాడీ సమావేశానికి హాజరు కావాలని కోరుతూ సంఘ్ నేతలు ఆదం సంతోష్ కుమార్, ఎం.భరణి భానుప్రసాద్‌లు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదం సృజన్‌కుమార్ పాల్గొన్నారు.

అడ్డగుట్ట యూపిహెచ్‌సిలో ముగ్గుల పోటీలు

అడ్డగుట్ట ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశా వర్కర్లకు ముగ్గుల పోటీలు నిర్వహించిన దృశ్యం

అడ్డగుట్ట, జనవరి 9 ప్రభాతవార్త: సంక్రాంతి పర్వది నాన్ని పురస్కరించుకొని మంగళవారం అడ్డగుట్టలోని యూపిహెచ్‌సిలో ఆశా వర్కర్లకు ముగ్గుల పోటీలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఎస్.పి.హెచ్.ఓ.డాక్టర్ రాజశ్రీ, అడ్డగుట్ట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయిశంకర్‌లు పాల్గొని ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ఆశా వర్కర్లను అభినందించారు.

సమాజ సేవకు అందరూ ముందుకు రావాలి: ఎమ్మెల్యే

శ్రీకుమార్‌కు చెక్కును అందజేస్తున్న కాలేరు

హైదరాబాద్, జనవరి 9 ప్రభాతవార్త: నిరుపేదల దహన సంస్కారానికి అండగా నిలుస్తూ, తాను నిర్వహిస్తున్న విలక్షణ సమాజ సేవలో భాగంగా మంగళవారం నాడిక్కడ అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ 35 మందికి సంబంధించిన 1,57,500 రూపాయల చెక్కును హిందూ స్మశాన వాటికి కార్యదర్శి శ్రీకుమార్‌కు అందజేయడం జరిగింది. సమాజ సేవకు అందరు ముందుకు రావాలని ఎమ్మెల్యే కోరారు.

మృతి చెందిన కానిస్టేబుల్ భార్యకు నగదును అందజేస్తున్న పహాడీషరీఫ్ పోలీసులు

నూతన ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన బిఆర్ఎస్ నేతలు

అల్వాల్, జనవరి 9 ప్రభాతవార్త: అల్వాల్ పోలీసు స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రాహుల్ దేవ్‌ను బిఆర్ఎస్ నేతలు మంగళవారం మర్యా ద పూర్వకంగా కలిశారు. శాంతి భద్రతలు పరిరక్షణలో సహకరించాలని ఈ సందర్భంగా సిఐ నేతలను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు దోలి రమేష్, ఆతీక్ పాషా, శోభన్, ప్రశాంత్ రెడ్డి, పవన్, రమేష్ రెడ్డి, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కట్టుదిట్టంగా పారిశుధ్య నిర్వహణ

సమీక్షా సమావేశంలో సిబ్బంది

అల్వాల్, జనవరి 9 ప్రభాతవార్త: ప్రజారో గ్యానికి సంబంధించి ఎటువంటి ఆలసత్వానికి తావు ఇవ్వరాదని అల్వాల్ సర్కిల్ డిసి శ్రీనివాస్ రెడ్డి అధికారు లను ఆదేశించారు. మంగళవారం సర్కిల్ కార్యా లయంలో పారి శుధ్య విభాగం పని తీరుపై డిసి సమీక్ష నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జిహెచ్ఎంసి ఉత్తమమైన స్థానం సాధించిన నేపథ్యంలో భవిష్యత్తులోనూ ఇదే తీరును కొనసాగించాలని కోరారు. ఇటీవల కొంత కాలంగా పారిశుధ్యం లోపాలు పలు ప్రాంతాలులో వెలుగులోకి వచ్చాయన్నారు. స్థానిక ఎమ్మెల్యేతో పాటు గా కాలనీ సంక్షేమ సంఘాలకు చెందిన ప్రతినిధులు ఫిర్యాదులు చేశారని వివరిం చారు. లోపాలను సరిదిద్దుకోవాలని లేని పక్షంలో శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆరోగ్యశాఖతో పారిశుధ్య విభాగం సమన్వయం చేసుకోవాలని కోరారు. కార్మికుల హాజరు పట్ల కఠినంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఎఎంహెచ్ఓ మంజుల, శానిటరీ సూపర్‌వైజర్ ప్రభాకర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కల్తీ రహిత రాష్ట్రంగా తెలంగాణాను తీర్చిదిద్దాలి

వినయ్ కిషోర్‌యాదవ్

సమావేశంలో మాట్లాడుతున్న వినయ్‌కిషోర్‌యాదవ్

సైఫాబాద్, జనవరి 9 ప్రభాతవార్త: ప్రపంచం లోనే అగ్రగామిగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రాన్ని కల్తీ రహిత రాష్ట్రంగా తీర్చిది ద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని స్వాభి మాన్ పరిషత్ తెలం గాణ రాష్ట్ర అధ్యక్షుడు కె.వినయ్‌కిషోర్‌యాదవ్ డిమాండ్ చేశారు. కల్తీలేని ఆహా రపదార్థాల నిషేదం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలతో ఒక కమిటిని ఏర్పాటు చేసి కల్తీ నిరోధానికి కృషి చేయాలని కోరారు. మంగళవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో (ఎన్‌సిఆర్‌డి) లెక్కల ప్రకారం దేశంలోని 19 ముఖ్య నగరాల్లో కల్తీ ఆహార పదార్థాలపై 291 కేసులు నమోదు కాగా ఇందులో 246 కేసులు హైదరాబాద్‌లోనే నమోదు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాంకేతిక రంగంలో దూసుకుపోతున్న హైదరాబాద్ నగరంలో అన్ని కల్తీతో కూడిన ఆహార పదార్థాలే ఎక్కడ చూసినా దర్శనమిస్తున్నాయని, దేశభవిష్యత్తును తీర్చిదిద్దే నేటి యువతీ యువకులు అర్ధాయుషతనే వారి జీవితాలు ముగుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పరిషత్ ప్రతినిధులు, న్యాయవాదులు సిరిగిరి ప్రభాకర్, పి.ప్రమోద్, రాజేష్, వెంకటేష్, అనుప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీతత్వం.. క్రమశిక్షణతో

విధ్వనభ్యసించాలి : అధ్యక్షులు పంకజ్ గుప్తా

కళాశాల విద్యార్థులతో బిజినెస్ ఎంబిఏ మేనేజ్మెంట్ ఉపాధ్యాయులు

తార్నాక, జనవరి 9 ప్రభాతవార్త: విధ్యార్థులు పోటీ తత్వం.. .క్రమశిక్షణతో విధ్వ నభ్యసించి ఒ.యూ కు తల్లితండ్రులకు పేరుతీసుకు రావా లని రౌండ్ టేబుల్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు పంకజ్ గుప్తా సూచించారు. ఒ.యూలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో మంగళవారం సందడిగా ఫ్రెషర్స్‌పార్టీ నిర్వహించారు. ఎస్పరాంజ అనే పేరుతో నిర్వహించిన ఈ వేడుకకు సీనియర్, జూనియర్ విధ్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేసి వివిద సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ వేడుకకు పూర్వ విద్యా ర్థి పంకజ్ గుప్తా, యూఎస్ నుంచి వచ్చిన పలువురు పూర్వవిద్యార్థులు హాజరై వారు ఎదుర్కోంటున్న సమస్యలు, అనుభవాలను విధ్యార్థులకు చెప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యూసీసీ అండ్ బీఎం హెడ్ అండ్ ప్రిన్సి పల్ ప్రొ. డి.శ్రీరాములు స్వాగతోపన్యాసం చేసి విధ్యార్థులకు వ్యక్తలను పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ రెగ్యూలర్, ఎంబీఏ టిఎం, బీబీఏ టీటీఎం విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఏఐఎన్‌యులో వెయ్యి రోబోటిక్ సర్జరీలు

హైదరాబాద్, జనవరి 9,ప్రభాతవార్త: ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ)మరోఘనత సాధించింది. యూరాలజీ, యూరో - అంకాలజీ ,నెఫ్రాలజీ విభాగాల్లో వెయ్యి రోబోటిక్ సర్జరీలను విజయవంతంగా పూర్తి చేసినట్లు ప్రకటించింది. ఈమేరకు మంగళవారం సోమాజిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐఎన్‌యూ ఎండీ డాక్టర్ సి.మల్లికార్జున, డైరెక్టర్ డాక్టర్ పిసిరెడ్డిలు మాట్లాడారు.ఈసందర్భంగా వారుమాట్లాడుతూ ఏఐఎన్‌యూలో రోబోటిక్ సర్జరీ ప్రోగ్రాం ..అత్యంత నైపుణ్యం కలిగిన సర్జన్ల, అత్యాధునిక అసిస్టెడ్ సర్జికల్ సిస్టం సమ్మిళితంగా ఉంటుందన్నారు. ఈవిధానం వల్ల చికిత్స సమయంలో మరింత ఖచ్చితత్వం, నైపుణ్యం, విజువలైజేషన్ వస్తాయన్నారు. సాధరణ శస్త్రచికిత్స చేయించుకునే రోగులకు తమ పనులు తిరిగి మొదలుపెట్టేందుకు ఎక్కువ కాలం విశ్రాంతి అవవసరమని ,కానీ రోబోటిక్ శస్రచికిత్స చేయించుకునే వారు త్వరగా కోలుకుంటారన్నారు. అలాగే రోబోల వాడకం పెరగడం వల్ల రోగులకు ఖర్చు కూడా గణనీయంగా తగ్గుతుందని వారు పేర్కొన్నారు.

రెవెన్యూ వ్యవస్థపై పట్టు ఉన్న వ్యక్తి సీసీఎల్ఏ

డైరెక్టర్ పదవి చేపట్టడం శుభపరిణామం

వీఆర్ఏ హక్కుల సాధన సమితి చైర్మన్ ఆర్.విజయ్

సీఎంఆర్వో ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.లచ్చిరెడ్డిని సత్కరిస్తున్న వీఆర్ఏ హక్కుల సాధన సమితి చైర్మన్ ఆర్.విజయ్

ముషీరాబాద్, జనవరి 9, ప్రభాత వార్త: రెవెన్యూ వ్యవస్థపై పట్టు ఉన్న లచ్చిరెడ్డికి సీఎంఆర్వో ప్రాజెక్ట్ డైరెక్టర్ (సిసిఎల్ఏ) బాధ్యతలు అప్ప గించటం శుభపరి ణామమని వీఆర్ఏ హక్కుల సాధన సమితి చైర్మన్ ఆర్. విజయ్ అన్నారు. మంగళవారం సీసీఎల్ఏ డైరెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన లచ్చిరెడ్డిని వీఆర్ఏ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్త బలోపేతానికి సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం అభినందనీయమని కొనియాడారు. సీఎం నిర్ణయంతో రాష్ట్రంలోని రైతులందరికీ న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ హక్కుల సాధన సమితి నాయకులు సత్యనారాయణ, సతీష్, చిరంజీవి, అశోక్, శివరాం పాల్గొన్నారు.

సంక్రాంతి తరువాత ఆటోడ్రైవర్లతో చర్చలు

మంత్రి పొన్నం ప్రభాకర్

సైఫాబాద్, జనవరి 9 ప్రభాతవార్త: కేవలం శ్రమశక్తిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వం తక్షణమే అదుకోవాలని అఖిల భారత అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) ఛైర్మన్ కౌషల్‌సమీర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కెకెసి ఛైర్మన్ కౌషల్‌సమీర్ ఆధ్వర్యంలో ఐఎన్‌టియుసి నాయకులు మంత్రి నివాసంలో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్‌ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు. దీంతో కొన్ని ప్రతిపక్ష ఆటో సంఘాలు కావాలని రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. గత దశాబ్ధ కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల అభివృద్ధి, సంక్షేమానికి ఎం చేసిందో చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. ఇప్పటికైన ప్రతిపక్షాలు ప్రభుత్వంపైన లేనిపొని ఆరోపణలు చేయడం మానుకోవాలని, ఆటో డ్రైవర్లను రెచ్చగోట్టవద్దని సూచించారు. ప్రతిపక్ష ఆటో డ్రైవర్ల సంఘాలు చెప్పె మాటలు నమ్మవద్దని ఆటో డ్రైవర్ల సంక్షేమం, అభివృద్ధికి సిఎం

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న ఆటో సంఘాల నాయకులు

ఎ.రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సంక్రాంతి తరువాత ఆటో డ్రైవర్ల సమస్యలను అన్ని సంఘాలతో చర్చించి సమస్యలను పరిష్కారిస్తామని మంత్రి హామీ ఇచ్చారని ఛైర్మన్ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కెకెసి వైస్-ఛైర్మన్ వేణు, ప్రధాన కార్యదర్శి పింగిలి సంపత్‌రెడ్డి, ఆటో విభాగం ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష మల్లేష్, ఐఎన్‌టియుసి నాయకులు నర్సింహ్మారెడ్డి, గోదా మల్లేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బిల్కిస్ బాను కేసులో సుప్రీంకోర్టు నిర్ణయింపై హర్షం వ్యక్తం చేసిన లోక్‌దళ్

సైఫాబాద్, జనవరి 9 ప్రభాతవార్త: బిల్కిస్ బానో కేసులో గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయం పట్ల భారత జాతీయ లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు హర్షం వ్యక్త చేశారు. దేశవ్యాప్తంగా సంచనం సృష్టించిన బిల్కిస్ బానో సామూహిక అత్యాచారం, ఆమె కుటుంబంలో 7 గురు దారుణ హత్య కేసులో 11 మంది దోషులకు విధించిన శిక్షను తగ్గిస్తూ గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయింపై సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పు పట్టడం చారిత్రాత్మకమైన నిర్ణయమన్నారు. ఈ నిర్ణయిం గుజరాత్ ప్రభుత్వానికి చెంపపెట్టువంటిదని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు తిరిగి పునావృత్తం కాకుండా చూడాల్సిన అవసరం ఉందని, సుప్రీంకోర్టు నిర్ణయిం అంద రికి సమాన న్యాయం లభిస్తుందన్న భరోసాను ఇచ్చిందన్నారు.

ముఖ్యమంత్రిని కలిసి

శుభాకాంక్షలు తెలిపిన ఆదం సంతోష్ కుమార్

సికింద్రాబాద్, జనవరి 9 ప్రభాతవార్త: హైదరాబాద్ జిల్లా లోని నియోజకవర్గాల్లో గత డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన రివ్యూ సమావేశంలో పాల్గొన్న అనంతరం సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మెరుగైన వైద్యం అందించేందుకు ఉచితవైద్య శిబిరం

పిఆర్‌నగర్‌లోని నీలిమ ఆసుపత్రి వద్ద ఉచిత వైద్య శిభిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

యూసుఫ్‌గూడ, జనవరి 9, ప్రభాతవార్త : పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు గాను ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్.నీలిమా శ్రీనువాస్ అన్నారు. మంగళవారం పిఆర్‌నగర్‌లో నీలిమ ఆసుపత్రి వద్ద నీలిమా 9పేరుతో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ప్రతి నెల 9వ తేదీన గర్భినీలకు ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించి వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులను అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

బిజెపి తెలంగాణ శాఖ ఎండోమెంట్ సెల్ కన్వీనర్‌గా సూర్య ప్రకాష్ అన్నా వజ్జుల

హైదరాబాద్, జనవరి 9 ప్రభాతవార్త: భారతీయ జెనతా పార్టీ తెలంగాణ శాఖ ఎండోమెంట్ సెల్ కన్వీనర్‌గా సూర్య ప్రకాష్ అన్నా వజ్జుల నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి నియామక పత్రాన్ని రాష్ట్ర కార్యాలయంలో సూర్యప్రకాష్‌కు అందజేశారు. మహబూబ్‌నగర్ జిల్లాకు పాలకుర్తి నియోజక వర్గం నరసింహులు పేటకు చెందిన ఈయన సామాజిక కార్యకర్తగా ఎన్నో దేవాలయాలు, వృద్ధాశ్రమాలు, కళ్యాణ మంటపాలు నిర్మించారు. బిజేపీలో సీనియర్ నాయకుడిగా ఉన్న సూర్యప్రకాష్‌కు పార్టీ గుర్తించి కొత్త భాద్యతలను అప్పగించింది. తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ సెల్ కన్వీనర్ గా భాద్యతలను ప్రజల సహకారంతో విజవంతంగా నిర్వహి స్తానని చెప్పారు. తనపై విశ్వాసం ఉంచి పదవీ భాద్యతలు ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, డా.లక్ష్మణ్, బండి సంజయ్, ఎన్.రాంచందర్‌రావు, ఎన్వీ ఎస్ఎస్ ప్రభాకర్, ఎన్.వి.సుభాష్, గీతా మూర్తిలకు కృతజ్ఞ తలు చెప్పారు.

అంధుల అక్షరశిల్పి లూయిస్ బ్రెయిలీ

సీబీఐ కోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతిశర్మ

సీబీఐ కోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతిశర్మ

చిక్కడపల్లి, జనవరి 9 ప్రభాతవార్త: అంధుల అక్షరశిల్పి లూయిస్ బ్రెయిలీ అని సీబీఐ కోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతిశర్మ అన్నారు. శతాబ్దిపూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమం మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో లూయిస్ బ్రెయిల్ జయంతి సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ నాగమారుతిశర్మ హాజరై బ్రెయిలీ చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు. పట్టుదలకు మారుపేరుగా, కఠన శ్రమకు, ఆదర్శ జీవితాలకు వన్నెలద్దిన వ్యక్తి, వైకల్యాన్ని జయించి, అనుకున్న పనిని సాధించిన మహనీయుడు అని అన్నారు. అంధుల అక్షర ప్రదాత అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల పరిరక్షణ సమితి అధినేత కొల్లి నాగేశ్వరరావు,నగర వికలాంగుల సంస్థ అధ్యక్షుడు శంకర్, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పార్కులో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయాలి

కమ్యూనిటీహాల్ తాళాలు తెరువాలని వినతి

మణికొండలోని డైమండ్‌హిల్స్ పార్కు వద్ద ఆందోళన చేస్తున్న స్థానికులు

నార్సింగి, జనవరి 9 ప్రభాతవార్త : మణికొండ మున్సిపల్ పరిధిలోని డైమండ్‌హిల్స్‌లో ఉన్న పార్కులో జరుగుతున్న అక్రమ కార్యకలాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు ఆందోళన నిర్వహించారు. అలాగే ప్రజల సౌకర్యార్థం నిర్మించిన కమ్యూనిటీహాల్‌కు తాళాలు తీయాలని కోరుతూ మున్సిపల్ కమీషనర్, నార్సింగి పోలీసులకు డైమండ్‌హిల్స్ కాలనీ ప్రజలు ఫిర్యాదులు చేశారు. ఇటీవల ఈ పార్కులో ఆకతాయిలు వచ్చి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని, మద్యం తాగి సీసాలు పగులగొడుతున్నారన్నారు. పార్కులో చిన్నారులు ఆడుకునేందుకు, పెద్దలు వాకింగ్ చేసేందుకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు వచ్చి కమ్యూనిటీ హాల్‌కు తాళాలు వేసుకున్నారని, మా కాలనీ వాసులకు అందుబాటులో ఉన్న ఈ కమ్యూనిటీహాల్‌కు తాళాలు వేయకూడదని ఎంత వేడుకున్నా వారు వినడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో మున్సిపల్ అధికారులుగాని, ప్రజాప్రతినిధులుగాని స్పందించి పార్కులోకి ఆకతాయిల రాకను అడ్డుకోవాలని, కమ్యూనిటీహాల్ తాళాలు తెరిపించాలని డైమండ్‌హిల్స్ కాలనీ ప్రతినిధులు రత్నకుమార్, యం.వి.చౌదరి, చంద్రమౌళి, శివరామకృష్ణ, వినీల్, తులసీ, శిరీష, వివేక్ తదితరులు డిమాండ్ చేశారు.

దేవాదాయ శాఖ ట్రైబ్యునల్ ఆదేశాల మేరకు

చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం ఆవరణలో షాపులు ఖాళీ

చిక్కడపల్లి, జనవరి 9 ప్రభాతవార్త: రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ట్రైబ్యునల్ కోర్టు ఆదేశాల మేరకు చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయానికి సంబంధించిన షాపులను ఆక్రమణలను మంగళవారం అధికారులు తొలగించి స్వాధీనం చేసుకున్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ బాలాజీ, ఇన్‌స్పెక్టర్‌లు సురేఖ, కె.సురేందర్ పర్యవేక్షణలో ఆశాఖ సిబ్బంది షాపులను ఖాళీ చేయించారు. ఈ సందర్భంగా అధికారులు బాలాజీ, సురేఖ మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖకు సంబంధించిన ఆరు షాపులున్నాయని, ఇందులో నలుగురు షాపు నిర్వాహకులు అద్దె చెల్లించకపోవడంతో బకాయిలు విపరీతంగా పెరిగిపోయాయని, గత కొన్ని సంవత్సరాల నుంచి ఎండోమెంట్ ట్రైబ్యునల్ కేసు నడుస్తుండగా చివరక మంగళవారం కోర్టు న్యాయమూర్తి తుది తీర్పును వెలువరిస్తూ వెంటనే షాపులను ఖాళీ చేయాలని తీర్పు వెలువరించారు.

జూ పార్కులో మొక్కలు నాటుతున్న డెల్ టెక్నాలజీస్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు

పేదలకు అన్నివేళల వైద్య సేవలు అందించాలి

యూసుఫ్‌గూడ, జనవరి 9, ప్రభాతవార్త : అత్యధికంగా పేదలు నివసించే బస్తీ పర్వత్‌నగర్ అనీ పేదలకు అన్ని వేళల అందుబాటులో ఉంటూ వారికి వైద్యులు సేవలు అందించాలని కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్ అన్నారు. మంగళవారం పర్వత్‌నగర్ యుపిహెచ్‌సి సెంటర్‌లో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శాలినిని కార్పోరేటర్ సత్కరించారు. అనంతరం ఆసుపత్రిలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించే దిశగా ఎన్ ఆరోగ్య సమితి కమీటి మీటింగ్ ఏర్పాటు చేశారు.ఆసుపత్రిలో రోగులకు సరైన విధంగా మంచినీటి సదుపాయం లేదని రాత్రి పూట వాచ్‌మెన్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా రాత్రి పూట ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండేవిధంగా స్టాఫ్ నర్సును నియమించాలని ఏదైన ప్రమాదం జరిగితే వారిని తీసుకువచ్చేందుకు ఆంబులెన్సును ఏర్పాటు చేయాలని తెలిపారు.అందుకు కార్పోరేటర్ వెంటనే స్పందించి తమ దృష్టికి వచ్చిన సమస్యలన్నింటిని స్థానిక ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్ళేల సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో లింగాల ఆయిలయ్య, భక్తి సంక్షేమ సంఘం అధ్యక్షులు జాహేద్ షరీఫ్, వీరారెడ్డి, టీఆర్ఎస్ రాజు, శంకర్

పర్వత్‌నగర్ యుపిహెచ్‌సి సెంటర్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శాలినిని అభినందిస్తున్న కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్

గంగపుత్ర, యోగిరాజు స్వామి, పార్వతమ్మ, లక్ష్మీ, రవిందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, తదితర

నిబంధనలను పాటించాలి

ఇంద్రానగర్‌లో నర్సరీని పరిశీలిస్తున్న టెక్నికల్ అసిస్టేంట్ వినోద్‌కుమార్

జిల్లెడు చౌదరిగూడ, జనవరి 09,(ప్రభాతవార్త): నర్సరీ నిర్వహనలో ప్రభుత్వ నిబందనలను పాటించాలని టెక్నికల్ అసిస్టేంట్ వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వార ఏర్పాటు చేస్తున్న నర్సరీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గ్రామానికి 11వేల మొక్కలు పెంచేందుకు ప్రణాళికలు తయారు చేసినట్లు తెలిపారు. గ్రామంలో మొక్కలు నాటెందుకు ప్రస్తుతం నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలు పెంచే కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన వివరించారు. గ్రామాలలో ప్రస్తుతం మట్టి ప్యాకెట్లు నింపె పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. మట్టి నింపిన తరువాత మొక్కలు పెంచే పనులు జరుగుతాయని ఆయన పెర్కొన్నారు. ప్రభుత్వ నిబంధల ప్రకారం పనులు జరుగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టేంట్ రాషుద్దిన్, ఉన్నారు.

మీ సేవ సెంటర్ ఏర్పాటు చేయాలి

ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న మొయినాబాద్ మండల స్వేరోస్ నెట్‌వర్క్ మండల అధ్యక్షుడు తొంట సందీప్ స్వేరో జిల్లా ఉపాధ్యక్షుడు మంగళారం ప్రవీణ్‌లు

మొయినాబాద్, జనవరి 9 ప్రభాతవార్త: మొయినాబాద్‌లో ఆధార్ మీ సేవ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని మొయినాబాద్ మండల స్వేరోస్ నెట్‌వర్క్ మండల అధ్యక్షుడు తొంట సందీప్ స్వేరో, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మంగళారం ప్రవీణ్‌లు చేవేళ్ల ఆర్డీవోను కోరారు. ఈ మేరకు వారు మంగళవారం వినతి పత్రాన్ని ఆర్డీవోకు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలకు అప్లై చేసుకోవడానికి ఆధార్ కార్డు వివరాలలోని చిన్న, చిన్న తప్పులు అవరోధంగా మారడంతో ఆధార్ వివరాల సవరణకు మొయినాబాద్‌లో ఆధార్ సెంటర్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారు తెలిపారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని మొయినాబాద్‌లో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. కాగా సామాన్యుల సమస్యల పరిష్కారానికి స్వేరో నాయకులు చూపిస్తున్న చొరవకు మొయినాబాద్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యే కసిరెడ్డికి వైస్ఎంపిపి సన్మానం

ఎమ్మెల్యే కసిరెడ్డిని సన్మానిస్తున్న వైస్ఎంపీపీ జక్కు అనంతరెడ్డి

ఆమనగల్లు, జనవరి08, ప్రభాతవార్త: కల్వకుర్తి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా గెలిచి పదవిబాధ్యతలు స్వీకరించిన కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆమనగల్లు వైస్ఎంపీపీ జక్కు అనంతరెడ్డి ఘనంగా సన్మానించారు. ఆమనగల్లు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ముగిసిన తరువాత వైస్ఎంపీపీ జక్కు కసిరెడ్డిని శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి అభినందించారు. రాజకీయాలకు తావులేకుండా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని అనంతరెడ్డి కోరారు. ప్రజాకాంక్ష మేరకు మండలాభివృద్ధిని చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రేస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన చందన్‌వెల్లి



అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న నాయకులు

షాబాద్, జనవరి 9, ప్రభాతవార్త : అయ్యప్ప నామస్మరణతో చందన్‌వెల్లి గ్రామం మార్మోగింది. షాబాద్ మండలంలోని చందన్‌వెల్లి గ్రామంలో మంగళవారం జరిగిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, అన్నదాన ప్రభువులు చేవెళ్ల స్వామి పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. దైవమార్గంతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో షాబాద్ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ పోతుగల్ రవీందర్‌నాయక్, బేగరి యాదయ్య, సుభాష్‌రెడ్డి, దయాకర్, కిషోర్‌నాయక్, గడీల కృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, వీరంపల్లి యాదయ్య, కృష్ణ, మహిపాల్‌రెడ్డి, టేకులపల్లి రాఘవేంద్రస్వామి, ఆయా గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

బొంరాస్‌పేట్,జనవరి9,ప్రభాతవార్త : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహాయనిధి(సిఎంఆర్ఎఫ్) చెక్కును కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జీ తిరుపతిరెడ్డి సహకారంతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్‌రాములుగౌడ్,ఉపసర్పంచ్ ఎల్లప్పగౌడ్ ఆధ్వర్యంలో ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడిన ఏర్పుమళ్ళ గ్రామానికి చెందిన హరీష్‌గౌడ్ తల్లిదండ్రులకు 3 లక్షల రూపాయాల ఎల్ఓసీ చెక్కును అందించడం జరిగిందని వారు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వార ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం చేసుకుంటున్న నిరుపేదలకు కొండంత అండ అన్నారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ చెక్కును అందిస్తున్న నాయకులు

పాడుబడిన గదిలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

- మంగల్‌పల్లి గ్రామ శివారులో ఘటన

- సుమారు 10రోజుల క్రితం మృతి చెంది ఉండొచ్చని భావిస్తున్న పోలీసులు

ఇబ్రహీంపట్నం, జనవరి 9, ప్రభాతవార్త: ఇబ్రహీంపట్నం మండల పరిధి మంగల్‌పల్లి గ్రామ శివారులో వ్యవసాయ పోలంలోని ఓ పాడుబడ్డ గదిలో కుళ్ళిపోయిన మహిళా మృతదేహం లభ్యం కావడం కలకలంరేపింది. మృతదేహం కుళ్ళిపోయి పరిసర ప్రాంతాంలో దుర్వాసన రావడంతో మంగల్‌పల్లి గ్రామస్థులు 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘనస్థలానికి చేరుకొని మృతదేమాన్ని పరిశీలించి 10 నుండి 12 రోజుల క్రితం మరణంచినట్లు భావిస్తున్నారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసారు.ఇబ్రహీంపట్నం ఎస్ఐ మారయ్య తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మంగల్‌పల్లి గ్రామానికి చెందిన గుండ్ల శ్రీశైలం పక్క పోలం కౌలుకు చేసే యాదయ్య పోలంలో రేకుల షెడ్డు ఉంది. శ్రీశైలంకు పనిముట్లు కావాలని యాదయ్యను అడగ్గ రెకుల షెడ్డులో ఉన్నాయని ఇద్దరు కలిసి ఆ షెడ్డు దగ్గరికి పోగానే దుర్వాసర రావడంతో ఆ షడ్డులోని రూము డోరు తెలిచి చూడగ కుళ్ళిన స్థితిలో మహిళ మృతదేహం కనిపించింది. దీంతో అతను వెంటనే 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు ఘటన స్థలానికి చెరుకున్నారు. గుర్తు తెలియని మహిళ సుమారు 50 నుండి 55 ఏండ్ల వయస్సు ఉంటుందని గుర్తించారు.ఈ మహిళ సుమారు 10 రోజుల క్రితం మరణంచినట్లు భావిస్తున్నారు. మృతదేహం కుడి చెయ్యిపై మూడు నక్షత్రం గుర్తులు, ఎడమ చేతిపై హిందీలో రాసిన పచ్చబోట్లు, మెడలో నల్ల పూసలు, ఎర్ర పూసలు, ఓం గుర్తులు గల లాకేట్‌తో కూడిన పుస్తెల తాడు, కుడి కాలుకి నల్ల దిష్ట తాడు, కాల్లకు, చేతులకు ఎర్ర గోర్ల పేయింట్, చెవులకు కమ్మలు ఉన్నట్లు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని గుర్తించిన వారు ఇబ్రహీంపట్నం పోలీసులను సంప్రతించాలని చెప్పారు.కేసు దర్యాప్తులో ఉన్నట్లు ఎస్ఐ మారయ్య తెలిపారు.

పీఆర్‌టీయుటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

పీఆర్టీయూ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

చేవెళ్ల, జనవరి 9 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం పీఆర్టీయూటిఎస్ సంఘం నూతన క్యాలెండర్‌ను ఎంఈవో సయ్యద్ అక్బర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులంతా కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ నిరంతరం పోరాటం చేస్తోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి,జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మెహరున్నిసా,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, జడ్పిహెచ్ఎస్ మల్కాపూర్ ప్రధానోపాధ్యాయులు పురందాస్,మండల అధ్యక్షుడు సత్తయ్యగౌడ్,ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంఘం సభ్యులు జనార్ధన్‌రెడ్డి,క్రిష్ణగౌడ్, జయక్రిష్ణ, శివకుమార్, రామచంద్రయ్య, వేణు,శ్రీనివాస్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ మండలంలో

షాబాద్, జనవరి 9, ప్రభాతవార్త : షాబాద్ మండల కేంద్రంలో పీఆర్టీయూటీఎస్ మండల క్యాలెండర్, డైరీ-2024 మంగళవారం ఆవిష్కరించడం జరిగింది. హూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండా విజయ్‌కుమార్, పీఆర్టీయూటీఎస్ అధ్యక్షులు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్. నర్సింలు పాల్గొని పీఆర్టీయూటీఎస్ మండల క్యాలెండర్, డైరీ-2024 ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జీహెచ్ఎం గోవింద్ లక్ష్మణ , సునీత, రాష్ట్ర బాధ్యులు అంజయ్య, జయరాజ్, రవీందర్, మండల బాధ్యులు ఖాజాపాష, ఆంజనేయులు, రియాజ్, రాము, సునీత, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

జిల్లెడు చౌదరిగూడ మండలంలో

జిల్లెడు చౌదరిగూడ, జనవరి 09,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలో మంగళవారం పీఆర్‌టీయ్ టీఎస్ 2024సంవత్సర క్యాలండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలలో క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టీఎస్ నాయకులు నర్సింహూలు, జగన్, కృష్ణ, సంజీవ్‌రెడ్డి, తులసికృష్ణ, శ్రీనివాస్, శంకర్, వెంకట్‌రావు. పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు,

వంతెన నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న ఆర్కపల్లి సర్పంచ్ ఏర్పుల జంగయ్య

మాడ్గుల, జనవరి 9, ప్రభాతవార్త: ఆర్కపల్లి, రవణపల్లి గ్రామాల మీదుగా సాగర్‌హైవేకు అనుసంధానం చేస్తూ వంతెన నిర్మించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి అర్కపల్లి గ్రామ సర్పంచ్ జంగయ్య వినతీపత్రాన్ని మంగళవారం అందజేశారు. సాగర్ రహదారికి దగ్గరగా రైతుల పోలాలు ఉన్నాయని ఈ వంతెన నిర్మించడంతో రైతులకు దగ్గర అవుతుందని ఎమ్మెల్యేకు వివరించారు.వర్షాలు వచ్చినప్పుడు వరద నీటి కారణంగా రైతులు ఆర్కపల్లి గ్రామానికి చెరుకోవడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సాగర్ హైవే నుండి వింజయూరు గేట్, సుద్దపల్లి, ఆశిరెడ్డి పల్లి మీదుగా సుమారు 15 కిలోమీటర్లు అవుతుందని వంతెన నిర్మాణంతో దూరభారం తగ్గుతుందని చెప్పారు.

నేడు ముత్యాల ముగ్గుల పోటీలు

బొంరాస్‌పేట్,జనవరి9,ప్రభాతవార్త : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని దుద్యాల్ మండల కేంద్రంలో ఉన్న నేతాజీ విద్యానికేతన్ పాఠశాల ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాడెంట్ రాఘవేందర్ యాదవ్ తెలిపారు.నేడు గురువారం ఉదయం 11గంటలకు నూతజీ విద్యానికేతన్ పాఠశాల అవరణలో మండలంలోనివివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఆసక్తి గల విద్యార్థులు ముత్యాల ముగ్గుల పోటీలో పాల్గోనేందుకు సరైన సమయంకు హజరుకావాలని అయన కోరారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను అందించడం జరుగుతుందని అయన తెలిపారు.

ఇటుకబట్టిలలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలను బడిలో చేర్పించిన ఉపాధ్యాయులు

బడిబయట పిల్లలను గుర్తించిన ఉపాధ్యాయులు

బొంరాస్‌పేట్,జనవరి9,ప్రభాతవార్త : బొంరాస్‌పేట్ మండలం మెట్లకుంట,బొజ్జన్నగడ్డతాండ పాఠశాల పరిధిలో బడిబయట పిల్లల సర్వేను ఎచ్ఎం వెంకటయ్య,ఉపాధ్యాయులు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సర్వేలో ఇటుక బట్టిలలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలలు ఉమా,మాధవ్,బేబీలు బడిబయట ఉన్నట్లు గుర్తించి బొజ్జన్నగడ్డ తాండ పాఠశాలలో ప్రవేశం కల్పించడం జరిగిందని వారు తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులకు తమపిల్లలను పాఠశాలకు పంపించాలని అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఐఈడి టీచర్ వేణుగోపాల్,సిఆర్‌పి సోమ్లనాయక్,తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో యూత్ పార్లమెంటు మోడలనయునైటెడ్ సైన్స్ ఫెయిర్ పోటీలు

అంకుశాపూర్‌లోని గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రారంభమైన యూత్ పార్లమెంటు మోడల్ యునైటెడ్ సైన్స్ ఫెయిర్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు.

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 9, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్‌లోని గురుకుల సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో రెండు రోజుల పాటు జరిగే యూత్ పార్లమెంటు మోడల్ యునైటెడ్ నేషన్స్ సైన్స్ పెయిర్ పోటీలు మంగళవారం ప్రారంభమైనట్లు జాయింట్ సెక్రటరీ శారద తెలిపారు. రాష్ట్రంలోని 13 రీజియన్ల నుండి సెలెక్ట్ అయిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన దాదాపు 1686 మంది బాలబాలికలు రాష్ట్ర స్థాయిలో జరిగే యూత్ పార్లమెంటు పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. వ్యాసరచన, పాటల పోటీలు, డ్రామా పోటీలు, నృత్య పోటీలు, క్విజ్ పోటీలు సైన్స్ ఫెయిర్ తదితర పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో విజేతలకు నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. మంగళవారం ప్రారంభమైన పోటీల ప్రారంభ కార్యక్రమానికి జాయింట్ సెక్రటరీ శారద, డిప్యూటీ సెక్రటరీ వెంకటలక్ష్మి, రీజనల్ కో ఆర్డినేటర్లు రజిని, నాగ కల్యాణి తదితరులు హాజరయ్యినట్లు తెలిపారు.

బావిలో యువకుడి మృతదేహం లభ్యం

ఘట్‌కేసర్, జనవరి 9, ప్రభాతవార్త: అనుమానాస్పదస్థితిలో ఓయువకుడు బావిలో శవమై తేలిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం. మహేందర్‌రెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌కు చెందిన ఒర్సు రమేశ్ (25) స్థానిక కర్ణం బావిలో మంగళవారం శవం తేలాడు. స్థానికులు ఘట్‌కేసర్ పోలీసులకు సమాచారం అందించడటంతో వారు చేరుకొని బావిలోంచి మృతదేహాన్ని బయటకు తీశారు. పోలీస్ డాగ్ స్క్వాడ్ బృందం చేరుకొని బావి పరిసరాల్లో ఆధారాల కోసం గాలించారు. రమేశ్ మృతదేహాన్ని చూసి కుటుంబసభ్యులు, బంధువులు బోరున విలపించారు. డ్రైవర్‌గా పనిచేస్తున్న రమేశ్ గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. నొప్పి సమస్యలతో పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందినప్పటికి నయం కాకపోవడంతో బాధ భరించలేక ఈనెల 6వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కాగా బావిలో శవమై తేలడంతో కడుపునొప్పి భరించలేక బావిలో పడి ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చని పోలీసులు బావిస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి ఆత్మహత్య కోణంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి తెలిపారు.

సంఘవిద్రోహ చర్యలకు పాల్పడితే చర్చలు తప్పవు

-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

ధ్వంసమైన దళిత బహుజన విప్లవ వీరుడు గోల్కొండ చక్రవర్తి విగ్రహాన్ని పరిశీలిస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

మాడ్గుల, జనవరి 9, ప్రభాతవార్త: సంఘవిద్రోహ చర్యలకు పాల్పడితే ఎంతటి వారైన చర్చలు తప్పవని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి హెచ్చరించారు. మాడ్గుల మండల పరిధిలోని అరువుపల్లి గ్రామంలో ఈనెల 6న రాత్రి గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసిన దళిత బహుజన విప్లవ వీరుడు గోల్కొండ చక్రవర్తి విగ్రహాన్ని పరిశీలించారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలను స్థానికులతో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గొప్ప చరిత్ర కలిగిన మహనీయుల విగ్రహాలు నెలకొల్పడంతో వారు సమాజానికి చేసిన సేవలు భావితరాలకు తెలిసే అవకాశం ఉందన్నారు. దళిత బహుజన విప్లవ వీరుడు గోల్కొండ చక్రవర్తి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని చట్టపరంగా చర్యలు తీసుకొని కఠనంగా శిక్షిస్తామన్నారు.తల్లి దండ్రులు తమ పిల్లలు చెడు అలవాట్లకు భానిసలు కాకుండ చూడవలసిన భాధ్యత ఉందన్నారు.కార్యక్రమంలో కల్పకుర్తి తాలుక అభివృద్ధి కమిటీ చైర్మెన్, తెలంగాణ పంచాయితీ రాజ్ చాంబర్ కార్యదర్శి యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, రాష్ట్ర బిసి సమఖ్య అధ్యక్షులు దుర్గయ్య గౌడ్, మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు నర్సింహా గౌడ్, గౌని నారాయణ గౌడ్, వెంకటయ్య గౌడ్, జగ్పాల్ రెడ్డి తదితరులున్నారు.

ఇంటి ముందు పార్కు చేసిన కారులో మంటలు చెలరేగి దగ్ధం

చౌదరిగూడ పంచాయతీ పరిధిలో ఇంటి ముందు పార్కు చేసిన కారులో మంటలు చేలరేగి బూడిద అయిన కారు దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 9, ప్రభాతవార్త: ఇంటి ముందు పార్కు చేసియున్న ఈర్టిగా కారులో మంటలు చేలరేగి అగ్నికి దగ్ధమైన సంఘటన పోచారం ఐటీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోచారం ఐటీసీ పోలీసులు, బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పోలీస్‌స్టేషన్ పరిధిలోని చౌదరిగూడ పంచాయతీ కాకతీయ నగర్ కాలనీరోడ్డులో నివాసం ఉండే శ్రీనివాస్ రావు తన ఇంటి సమిపంలో ఈర్టిగా కారు (టీఎస్ 09 ఈఎమ్ 3346) రాత్రి ఏడు గంటల సమయంలో పార్కు చేసినట్లు తెలిపారు. దాదాపు అర్ధరాత్రి రెండు గంటల తర్వాత కారు ఇంజిన్‌లో పెద్దగా ఒకేసారి పేలుడు శబ్దం వచ్చి మంటలు చేలరేగినట్లు పోలీసులు తెలిపారు. రాత్రి వేళ అటుగా వెళ్తున్న జోమాటో బాయ్ కారు మంటల్లో కాలిపోవడం చూసి ఇంటి ముందు పెద్దగా అరువగా ఇంటి యాజమానితో ఆటు చుట్టుప్రక్కల వాళ్లు లేచి వాటర్‌పోసి మంటలు ఆర్పేసరికి కారు పూర్తిగా దగ్ధమైనట్లు పోలీసులు తెలిపారు. కారు ఇంజిన్‌లోనే పెద్ద శబ్దంతో పేలి మంటలు అంటుకున్నట్లు తెలిపారు. కారులో మంటలు చేలరేగిన విషయమై అక్కడ ఉన్న సీసీ కెమెరాలో రికార్డు అయ్యినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీసీ పోలీసులు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు సామాగ్రీ, పౌష్టికాహారం వితరణ

అంగన్‌వాడీ కేంద్రానికి ఐసీడీఎస్ అధికారుల చేతుల మీదుగా పౌష్టికాహారం, సామాగ్రీ అందజేస్తున్న హెబిఎల్ సంస్థ ప్రతినిధులు

శామీర్‌పేట్, జనవరి 9, ప్రభాతవార్త: అంగన్‌వాడీ కేంద్రాల్లో అవసరమైన సామాగ్రీ, పరికరాలను అందజేయడం అభినందనీయమని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరక్టర్ క్రిష్ణారెడ్డి అన్నారు. శామీర్‌పేట్ మండలం ఉప్పరిపల్లి, అంతాయపల్లి, హకీంపేట్, సింగాయపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు హెబిఎల్ సంస్థ సౌజన్యంతో అవసరమైన సామాగ్రీ, చిన్నారులకు పౌష్టికాహార వితరణ ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ అధికారుల చేతుల మీదుగా హెబిఎల్ సంస్థ ప్రతినిధులు అంగన్‌వాడీ కేంద్రాలకు ఎల్ఈడీ టివి, పాలు త్రాగే కప్పులు, పిల్లలకు రెండుజతల యూనిఫామ్, పలకలు, ప్రెషర్ కుక్కర్లు, చాపలు ఇతర పరికరాలను అందజేశారు. పౌష్టికాహారం అందించడంలో భాగంగా ప్రతిరోజు పిల్లలకు పాలు, చిక్కి, అరటిపళ్లు అందించడం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరక్టర్ క్రిష్ణారెడ్డి, సిడిపిఓ ఉదయశ్రీ, సూపర్‌వైజర్, పద్మ, కౌన్సిలర్ పాండు, హెబిఎల్ ప్రొడక్షన్ మేనేజర్ ఆర్ఎస్. సుధాకర్, సిఎస్ఆర్ అసోసియేటర్ పి.విజయలక్ష్మి, కోఆర్డినేటర్ కృష్ణంరాజు, కల్పన, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

వివరాలు ఇవ్వడం లేదని తహసీల్దార్‌కు ఫిర్యాదు

కొడంగల్ రూరల్, జనవరి 9 (ప్రభాతవార్త): కొడంగల్ మండల పరిధిలోని అప్పాయిపల్లి (ఎరన్‌పల్లి) గ్రామానికి చెందిన రేషన్ డీలర్ కిషన్‌సింగ్ రేషన్ దుకాణానికి సంబంధించిన వివరాలు ఇవ్వడం లేదని గ్రామస్థులు బందెయ్యగౌడ్, కాశప్ప, రసూల్, కిష్టప్ప, లక్ష్మప్ప, నగేశ్, వెంకటప్ప, రఫీ, వెంకటప్ప, రాములు, బాలప్ప, కాశ్యనాయక్, జీ.కాశప్ప, మౌలన్‌సాబ్ తదితరులు మంగళవారం కొడంగల్ తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన కిషన్ సింగ్ ఎన్నో సంవత్సరాలుగా డీలర్‌గా కొనసాగుతున్నాడని, పలుమార్లు రేషన్ సరుకుల గురించి వివరాలు అడిగితే ఇవ్వకపోవడంతో సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రేషన్ దుకాణానికి సంబంధించిన పూర్తి వివరాలను ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేస్తున్న అప్పాయిపల్లి గ్రామస్థులు

ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి : టీయూటీఎఫ్

బంట్వారం,జనవరి 09 (ప్రభాతవార్త) : ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు టీయూటీఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు బి.సుదర్శన్, వెంకటేష్‌లు విజ్ఞప్తి చేశారు. మంళవారం ఆయన నివాసంలో కలిసి క్యాలండర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తాము ఎన్నో పోరాటాలు చేశామని, అయిన రాష్ట్ర ఏర్పాటు అనంతరం నిరాదరణకు గురయ్యామని వాపోయారు. దశాబ్ద కాలంగా పదోన్నతులు లేక 6 ఏళ్ళుగా బదిలీలు నియామకాలు జరగలేదన్నారు. నూతన ప్రభుత్వం స్పందించి వెంటనే ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల ం పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ప్రసాద్, బందయ్యా, దీపక్ రాథోడ్, అనిల్, ప్రకాష్, శ్రీనివాస్, శేఖర్, అంజయ్య, గంగాధర్ రావు, శ్రీనివాస్, రాఘవేందర్, ఆరిపుల్ల, నైమత్ ,తదితరులు పాల్గొన్నారు.

టీయూటీఎఫ్ క్యాలండర్ ఆవిష్కరిస్తున్నా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న జడ్పీటిసి స్వప్న

గ్రామాల అభివృద్ధే లక్ష్యం : జడ్‌పిటిసి

న్యాల్‌కల్, జనవరి 9, ప్రభాతవార్త: మండలంలోని టేకూర్ పంచాయతీ నుంచి హామ్లేట్ గ్రామమైన తాట్‌పల్లివరకు ఫార్మేషన్ రోడ్డు నిర్మాణానికి మంగళవారం జడ్పీటిసి సభ్యురాలు బోడ స్వప్నభాస్కర్ భూమిపూజ నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జడ్పీటిసి సభ్యురాలు బోడ స్వప్న మాట్లాడుతూ 3 లక్షల జడ్పీ నిధులతో ఫార్మేషన్ రోడ్డును నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. విడతల వారిగా గ్రామాల్లో అభివృద్ధి పనులు నిర్వహిస్తూ మండల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో టేకూర్, మిర్జాపూర్(ఎన్) గ్రామాల సర్పంచులు అమీర్, మల్లారెడ్డి, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు ఎల్‌చల్ నర్సింహారెడ్డి, న్యాల్‌కల్ సొసైటీ డైరెక్టర్ అశోక్ పాటిల్, తాటిపల్లి గ్రామ అధ్యక్షులు శివకుమార్ స్వామి, నాయకులు సంతోష్ పాటిల్, నవీన్ పాటిల్, సిద్దయ్య స్వామి, వైద్యనాథ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఖజానా కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

-క్యాలెండర్ ఆవిష్కరణలో టిపిటిఎఫ్ నాయకులు

టిపిటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

అల్లాదుర్గం, జనవరి 9, ప్రభాతవార్త: ఉద్యోగ, ఉపాధ్యాయులకు స్థానికంగా ఎస్‌టిఓ కార్యాలయాన్ని ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంగయ్య, వెంకట్‌రామ్‌రెడ్డి అన్నారు. టిపిటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికంగా ఎస్‌టిఓ కార్యాలయం లేకపోవంతో 60 కిలో మీటర్ల దూరంలో మెదక్‌లో ఉన్న ఖజానా కార్యాలయానికి వెళ్లేందుకు అవస్థలు పడాల్సి వస్తోందని విచారం వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న 3 విడదల కరువు భత్యాన్ని సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అల్లాదుర్గం, రేగోడ్ మండలాల్లోని పాఠశాలల, విద్యారంగ సమస్యల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఆయా మండలాల్లోని పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సూచించారు. 317 జిలో ద్వార నష్టపోయిన వారికి స్వంత జిల్లాలకు పంపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటి కన్వీనర్ యాదగిరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హీరా లాల్, జిల్లా ఉపాధ్యక్షులు బి యాదగిరి, జిల్లా నాయకులు నాసర్ పటేల్, అల్లాదుర్గం, రేగోడ్ మండలాల కమిటి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలకిష్టయ్య, వీరప్ప, బాబు తదితరులు పాల్గొన్నారు.

అండర్ డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్

అండర్ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, జనవరి 9, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీ 13వ బ్లాక్‌లో రూ.30 లక్షలతో కొనసాగుతున్న అండర్ డ్రైనేజీ పనులను మంగళవారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా పుష్పనగేష్ మాట్లాడుతూ పనులు చివరి దశలో ఉన్నాయన్నారు. కాలనీలో పర్యటిస్తూ ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అండర్‌డ్రైనేజీ పనులు కొనసాగుతుండటంతో ఎక్కడపడితే అక్కడ మట్టికుప్పలు వేశారని, ఫలితంగా సమస్యలకు గురవుతున్నామని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికితేగా స్పందించి వెంటనే కాంట్రాక్టర్‌కు ఫోన్‌చేసి త్వరగా మట్టికుప్పలు లేకుండా చేయాలని ఆదేశించారు. కాలనీలో సిసిరోడ్డు మంజూరైందని, వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు.కార్యక్రమంలో శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, చాకలి నర్సింహ, మహేందర్‌రెడ్డి, హన్మంతు, సీఎం మల్లేశ్, అనిల్, ఖాజా ఉన్నారు.

పోలీసు ఠాణాను పరిశీలించిన ఎస్‌పి

ఝరాసంగం పోలీసు ఠాణాను సందర్శించిన ఎస్‌పి రూపేష్ చెన్నూరి

ఝరాసంగం, జనవరి 9, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని పోలీసు ఠాణాను మంగళవారం జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి పరిశీలించారు. పోలీసు ఠాణాకు చేరుకున్న ఎస్‌పి ఎస్ఐ రాజేందర్‌రెడ్డి సాదరంగా స్వాగతం పలికారు పోలీసు ఠాణా పరిసరాలను ఎస్‌పి పరిశీలించి ఠాణాలోని రికార్డులను పరిశీలించారు. పోలీసులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎస్‌పి అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో డిఎస్‌పి రఘు, రూరల్ సిఐ నోముల వెంకటేశం, ఎస్ఐ రాజేందర్‌రెడ్డిలు ఉన్నారు.

అయోధ్య రాములోరి అక్షింతల పంపిణీ

చిన్నశంకరంపేట, జనవరి 9, ప్రభాతవార్త: అయోధ్య రాములోరి అక్షింతలను ఖాజాపూర్, కుమ్మరిపల్లి గ్రామాలలోని హనుమాన్‌దేవాలయంలో మంగళవారం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు గ్రామంలోని పుర వీధుల గుండా తిరుగుతూ రామనామ సంకీర్తనలతో ఇంటింటికి తిరుగుతూ అక్షింతలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కుంట నాగలక్ష్మి, సిద్దిరాములు, ఉప సర్పంచి ఉపేందర్‌రడ్డి, నరేందర్‌రెడ్డి, తిగుళ్ల స్వామి, కుంట శేఖర్, కుమ్మరి నాగరాజు, కుమార్, దిడ్డి యాదగిరి, కృష్ణమూర్తి, బాలయ్య,రాములు, రవి, చాకలి జగన్, కుంట రాజు, తాళ్ల సాయికుమార్‌గౌడ్, అనిల్, భక్తులు పాల్గొన్నారు.

ఖాజాపూర్‌లో శ్రీరాముల వారి అక్షింతలను పంపిణి చేస్తున్న భక్తులు

ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలి

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ

చిన్నకోడూరు, జనవరి 9, ప్రభాతవార్త: ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. చిన్నకోడూరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అధ్యక్షతన నేషనల్ అకాడమీ అఫ్ కన్ స్ట్రక్షన్ అధ్వర్యంలో 90 రోజులు శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు అందజేసి మాట్లాడారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు సహకారంతో సిద్దిపేట జిల్లా కేంద్రంలో 10 కోట్లతో న్యాక్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సెంటర్‌లో ఎంతో మందికి ఉపాధి కల్పించవచ్చునని తెలిపారు. రెండో శిక్షణ తరగతులు ప్రారంభించినట్లు తెలిపారు. లేబర్ కార్డు ఉన్న వరు విధిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లేబర్ కార్డులేని మహిళలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పురుషులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ లేబర్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, ఏడీ రాములు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, సర్పంచ్ కాముని ఉమేష్‌చంద్ర, ఎపిఎం మహిపాల్, సీసీలు శ్రీనివాస్‌రెడ్డి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ

ఆరు గ్యారెంటీలను ప్రజలకు అందించాలి...

ఆరు గ్యారెంటీల పథకాలు ప్రజలకు ప్రభుత్వం అందించాలని జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో డాటా ఎంట్రీని అమె పరిశీలించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నారు.

నాగసముద్రాల మోడల్‌స్కూల్ వద్ద బస్‌లో వచ్చిన విద్యార్థులు

మంత్రి రాకతో 'విద్య'కు బస్ వచ్చింది

హుస్నాబాద్, జనవరి 9, ప్రభాతవార్త : హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం నాగసముద్రాల గ్రామంలోని మోడల్‌స్కూల్ పాఠశాలలో విద్యనభ్యసించే చిన్నారులకు తమ విద్య సాగించేందుకు ఇన్నాళ్ళు అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేగా ఎన్నికై, మంత్రి అయిన పొన్నం ప్రభాకర్ పాఠశాలకు బస్ సౌకర్యం కల్పించడంతో విద్యార్థులు ఆనందరం వ్యక్తం చేశారు. ఈ విషయంపై పోరెడ్డిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు స్పందిస్తూ తమ ఉజ్వల భవిష్యతునబంగారుబాట వేసేలా మంత్రి చొరవచూపారని పొన్నం ప్రభాకర్‌తో పాటు హుస్నాబాద్ డిపో మేనేజరు వెంకటేశ్వర్లుకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

హుస్నాబాద్ బస్‌డిపోకు రెండు నూతన ఎక్స్‌ప్రస్‌లు..ప్రారంభించనున్న మంత్రి

హుస్నాబాద్ బస్‌డిపోకు రెండు నూతన ఎక్స్ ప్రెస్ బస్‌లు మంజూరై నట్లు డిపో మేనేజరు వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భం గా మంజూరైన బస్సులను బుధవారం రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సాయంత్రం 4గంటలకు ప్రారంభిస్తారన్నారు.

చదువుల తల్లి ఫాతిమాషేక్

హుస్నాబాద్, జనవరి 9,ప్రభాతవార్త : చదువుల తల్లి ఫాతిమాషేక్ అని విద్యావంతుల వేదిక అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్, మాజీ సర్పంచ్ కేదం లింగమూర్తి అన్నారు.మంగళవారం భాతరదేశ తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమాషేక్ 193వ జయంతిని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రి బాయిపూలే, ఫాతిమాషేక్‌లు ఒకేవిద్యాసంస్థలో ఉపాధ్యాయ శిక్షణ పొందారని అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే ప్రారంభించిన బాలికల పాఠశాల ఫాతిమా ఇంట్లోనే ఉండేదని అప్పట్లో పాఠశాలకు ఎవరూ ఇల్లు ఇవ్వకపోతే ఫాతిమా అన్న ఉస్మాన్‌షేక్ తన ఇంట్లోనే ఒక రూం ఇచ్చి పాఠశాల ఏర్పాటు చేశారన్నారు. ఇదేపాఠశాలలో సావిత్రి బాయిపూలే, ఫాతిమా షేక్‌లు పిల్లలకు చదువు అందించారన్నారు. ఫాతిమాషేక్ చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ హస్సన్, షబ్బీర్, అహ్మద్ రసూల్, హరీఫ్, యాకుబ్, చాంద్‌పాషా, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్, రవి, పోలోజు రవిందర్, బాలయ్య, రాజయ్య, పాండు, రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

అర్చకరత్న నేషనల్ అవార్డుకు ఎంపికైన శ్రీరంగం రామాచారి

కొహేడ, జనవరి 9, ప్రభాతవార్త :

అర్చకరత్న నేషనల్ అవార్డుకు కొహేడ మండలం రాంచంద్రాపూర్ గ్రామానికి శ్రీసీతారామాంజనేయ ఆలయం అర్చకులు శ్రీరంగం రామాచారి ఎంపికయ్యారు. ఈ మేరకు అవార్డు నేషనల్ కమిటీ చైర్మన్ బిఎస్ఎ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ బహుజన జాతీయ కార్యాలయం హైదారాబాద్‌లో అవార్డుపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అవార్డుగ్రహీత రామాచారి మాట్లాడుతూ శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో 38 సంవత్సరాలుగా అర్చకత్వంచేస్తూ ప్రజల భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధికి తోడ్పడుతూ శ్రీరాముని సేవే పరమావధిగా భావిస్తూ జీవనం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గతంలో 20 సంవత్సరాలు ప్రైవేటు పాఠశాల నెలకొల్పి విద్యార్థులకు విద్యను అందించారు. గోదావరి పురస్కరాల సయంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ద్వారా ప్రశంసా పత్రం పొందినారు. అ అవార్డు రామచంద్రపురం గ్రామ ప్రజలకు రామ భక్తులకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

అర్చకరత్న నేషనల్ అవార్డును అందుకుంటున్న దృశ్యం

ఎర్దనూర్‌లో అక్రమంగా కేటాయించిన భూములను పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

ఎర్దనూరులో అక్రమంగా కేటాయించిన భూములను పరిశీలించిన రెవెన్యూ అధికారులు

కంది, జనవరి 9, ప్రభాతవార్త:

మండలంలోని ఎర్దనూర్ గ్రామంలో రైతులకు చెందిన భూములను మైనింగ్ కంపెనీలకు కేటాయించారని గ్రామ రైతులు ఆర్‌డిఓ దృష్టికి తేగా ఆర్‌డిఓ ఆదేశాల మేరకు మంగళవారం ఆర్ఐ వెంకటరెడ్డి, ఇరిగేషన్ ఏఈఈ మజీర్, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిగరింగ్ కమిటి సభ్యులు పంబల్ల దుర్గాప్రసాద్, గ్రామస్థులు మల్లేశం, టి నగేష్ చారి, యాదయ్య, వీరనన, లక్ష్మి, పి నీలమ్మ, రాజమ్మ తదితరులు సదరు భూములను పరిశీలించారు. లావణ్ భూముల్లో మైనింగ్ పనులు నిలిపివేయాలని ఆర్ఐ కర్మాగారం బాధ్యులు సూచించారు. ధ్వంసం చేసిన కుంటలను వెంటనే పునరుద్ధరించాలని ఏఈఈ ఎస్ఆర్ శ్రీనధి మైనింగ్ కంపెనీలకు ఆదేశించారు.

ఉత్సాహంగా ఆర్టీసీ ఉద్యోగుల వనభోజనాలు

మాట్లాడుతున్న డిఎం వెంకటసూర్యనారాయణ

జహీరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త: టిఎస్ ఆర్టీసి ఆధ్వరనయంలో మంగళవారం పట్టణంలోని ఆర్టీసి బస్ డిపో ఆవరణలో వన భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ రీజనల్ మేనేజర్ జోత్స్న, డిపో మేనేజర్ వెంకట సూర్యనారాయణలు హాజరై ఉద్యోగులతో కలిసి వన భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినా కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్ జోత్స్న, డిపో మేనేజర్ వెంకట సూర్యనారాయణలు మాట్లాడుతూ ఆర్టీసిలో పని చేసే కండక్టర్, డ్రైవర్లు, ఇతర ఉత్యోగులకు యాజమాన్యం ఆదేశం మేరకు ప్రతి సంవత్సరం వన భోజన కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. ఆర్టీసి ఉద్యోగులు, సిబ్బంది మానసికంగా ఉత్సాహపరిచేందుకు వన భోజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగుల మానసిక ఆత్మస్త్రాన్ని పెంచేందుకు క్రీడలు, వన భోజనాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్టీసి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రొత్సహించేందుకే పోటీలు

-జడ్‌పిటిసి ధారాసింగ్

పెద్దేముల్, జనవరి 9, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకే క్రీడా పోటిలు నిర్వహిస్తున్నట్లు జడ్‌పిటిసి ధారాసింగ్ అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో జడ్‌పిటిసి ధారాసింగ్ మాట్లాడుతూ మండలంలోని ఉన్నత పాఠశాల, కేజిబివి, మాడల్ స్కూల్ విద్యార్థులు ఈ నెల 29, 30, 31న నిర్వహించే క్రీడా పోటిల లో పాల్గొనాలని అన్నారు. 6,7,8 జూనియర్ విద్యార్థులు 9, 10 సీనియర్ విద్యార్థులకు కబడ్డి, ఖోఖో, వాలిబాల్‌తో పాటు అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి పాఠశాల నుంచి క్రీడా పోటిలలో పాల్గొనెందుకు విద్యార్థులను సన్నద్దం చేసే భాధ్యత పీఈటి, ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. పా ర్టిల కతీతంగా నిర్వహించే క్రీడా పోటిలకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, యంపిటిసీలు చొరవ చూపాలని అన్నారు. విద్యార్థులలో దాగియున్న నైపుణ్యం వెలికితీసేందుకు ఈ క్రీడా పోటిలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, జిల్లా ఉపాధ్యాక్షులు న్యాయవాది ఎల్లారెడ్డి, మం డల కోఆప్షన్ సభ్యులు నసీర్, బీసీ సెల్ ఉపాధ్యాక్షులు ఆనం దచారీ, పుల్లమోల్ల శ్రీనివాస్‌రెడ్డి,డివై నర్సిములు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి పోటీలు

సిద్దిపేట రూరల్, జనవరి 9, ప్రభాతవార్త : సమాజంలో శాస్త్ర ప్రచారము, శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించడం కోసం జన విజ్ఞాన వేదిక నిర్విరామ కృషి చేస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. చెకుముకి సైన్స్ సంబరాలు గోడ పత్రికను అయన అవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వ సమగ్ర శిక్ష సహకారంతో ప్రతి యేటా నిర్వహించే చెకుముకి ప్రతిభా పరీక్షను ప్రధానోపాధ్యాయులు ఉన్నత పాఠశాలలో నిర్వహించాలని అయన కోరారు. పాఠశాల స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు చెకుముకి సైన్స్ సంబరాలు 2023-24 నాలుగు స్థాయిలలో నిర్వహించడం జరుగుతుందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి పి.నర్సింహులు తెలిపారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ములుగు బాలరాజు మాట్లాడుతూ పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ఈనెల 19న మండల స్థాయి టెస్ట్ 27న జిల్లా స్థాయి ఫిబ్రవరి 3న నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ఎంపికైన విద్యార్థులను ఫిబ్రవరి 9,10,11వ తేదీలలో హైదారాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో సెక్రోటరియల్ అఫీసర్ రామస్వామి, ప్రధానోపాధ్యాయులు రామచంద్రం, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ సత్యం, జన విజ్ఞాన వేదిక జిల్లా సైన్స్ అండ్ టెక్నాలజీ కన్వీనర్ సాదత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాల గోడ పత్రికను అవిష్కరిస్తున్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి

ప్రభుత్వ పథకాల్లో సహకారం అందిస్తా

ఎమ్మెల్యే చింత ప్రభాకర్

కొండాపూర్, జనవరి 9, ప్రభాతవార్త: పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 1 లక్ష, తులం బంగారాన్ని అందించి ఆసరాగా నిలవాలని, అందుకు సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. మంగళవారం కొండాపూర్‌లోని రైతువేదికలో 50మంది లబ్ధిదారులకు డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మలాజగ్గారెడ్డితో కలిసి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో చేసిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపిల్లల వివాహానికి రూ.1లక్ష, తులం బంగారం అందించేందుకు సిద్దంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మనోజ్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యులు పద్మావతిపాండురంగం, ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ అనిత, ఎంపిడిఓ మధులత, సర్పంచ్‌లు రుక్మోద్దిన్, నర్సింలు, రాములు నాయక్, హేమలత అరవిందరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై ప్రభు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మ్యాకం విఠల్, సొసైటీ చైర్మన్ ఎల్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ చైర్మన్ నర్సింహారావు దేశ్‌పాండే, కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, రామారావు దేశ్‌పాండే, నర్సింలు, సునీల్, బిఆర్ఎస్ నాయకులు రామ చంద్రయ్య, పాండురంగం, జగదీశ్వర్, రాందాస్,గోవర్ధన్, నగేష్, శేఖర్ పాల్గొన్నారు.

గురుకులాల్లో విద్యార్థుల మృతిపై విచారణ చేపట్టాలి

జహీరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త: మండల పరిధిలోని రంజోల్ గురుకుల కళాశాలలో విద్యార్థిని బేగరి స్వప్న ఆత్మహత్యపై ఉన్నతాధికారులతో విచారణ చేపట్టి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని సమతా సైనిక్ దళఖ జిల్లా అధ్యక్షులు కారణం రవికుమార్ డిమాండ్‌చేశారు. మంగళవారం రవికుమార్ మాట్లాడుతూ జిల్లాలోని సంక్షేమ గురుకులాల్లో విద్యార్థుల మరణాల పరంపర కొనసాగుతున్నా అధికారులు నివారణ చర్యలు చేపట్టకకోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. గురుకులాల్లో ఇటీవల 5 మంది విద్యార్థులు (అందోల్, ముత్తంగి, గిర్మాపూర్, సిర్గాపూర్, రంజోల్ గురుకులాల్లో) మృత్యువాత పడ్డారని గుర్తు చేశారు. విద్యార్థుల మరణాలతో తల్లిదండ్రుల్లో గుబులు నెలకొందని, చదువులకు తమ చిన్నారులను దూరం చేసేందుకు యత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులతో విచారణ చేపట్టి విద్యార్థుల మరణాలను ఆపేలా చర్యలు తీసుకోవాలని రవికుమార్ డిమాండ్ చేశారు.

వడ్డిలో పేదలకు దుప్పట్ల పంపిణీ

న్యాల్‌కల్, జనవరి 9, ప్రభాతవార్త: మండలంలోని వడ్డి గ్రామంలో 20 మంది పేదలకు స్వామి వివేకానంద సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఆనందీశ్వర్ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వివేకనంద సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఆనందీశ్వర్ మాట్లాడుతూ చలికాలం కావడంతో ప్రజలు చలికి వణికిపోతున్నారని, పేదలు దుప్పట్లు,రగ్గులు కొనుక్కొనే స్థితి లేక నిత్యం రాత్రిళ్లు చలితో అవస్థలు పడుతూ అనారోగ్యానికి గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సేవా సమితి సహకారంతో గ్రామానికి చెందిన 20 మంది పేదలకు దుప్పట్లు పంపిణి చేశామన్నారు. కార్యక్రమంలో వివేకనంద సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఆనందీశ్వర్, బాధ్యులు ఉమేష్, శ్రీకాంత్, సాయిరాం, సచిన్, రసూల్, ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఇరుముడితో శబరికి బయలుదేరిన అయ్యప్పస్వాములు

చిన్నశంకరంపేట, జనవరి 9, ప్రభాతవార్త: మండలానికి చెందిన అయ్యప్ప మాలధార భక్తులు మంగళవారం శబరిమలకు బయలుదేరి వెళ్లారు. స్థానికంగా ఉన్న అయ్యప్పస్వామి దేవాలయంలో గురుస్వామి వెంకట్‌రాంరెడ్డిని ఇరుముడిని కట్టి పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామికి ముడుపులు చెల్లించేందుకు పలువురు భక్తులు స్వాములకు కానుకలు ఇచ్చారు. అనంతరం అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక వాహనాలలో శబరికి తరలివెళ్లారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మాదవి రాజు, గంగా నరేందర్, లక్ష్మారెడ్డి, రంగారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

కొండపాక, జనవరి 9, ప్రభాతవార్త :ప్రజలకు సేవలందిండంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికాసిత్ భారత్ సంకల్ప్ యాత్రను మంగళవారం కుకునూరుపల్లి మండల పరిధిలోని మంగోల్, కోనాయిపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుల్లోజు కిరణ్‌కుమార్‌చారి ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించి రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు డ్రోన్ సేవల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ బల్బీర్ సింగ్, ఎంఎల్‌హెచ్‌పి ఉదయ్ కిరణ్, ఎఎన్ఎంలు విజయలక్ష్మి, దేవి నాగలక్ష్మి, ఆశా వర్కర్ ఎం. పద్మ, పి.పద్మ, అంగన్‌వాడి టీచర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి టిఎస్‌యుటిఎఫ్ పనిచేస్తుంది

దుద్దెడలో 2024 క్యాలెండర్‌ను అవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

కొండపాక, జనవరి 9, ప్రభాతవార్త : ఉపాధ్యాయులు సంక్షేమానికి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి టీఎస్ యూటీఎఫ్ చేసున్న కృషి అభినందనీయమని స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం లక్ష్మి, టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి అన్నారు. మంగళవారం దుద్దెడ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా క్యాలెండర్ 2024ను అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయుల పక్షాన ఉండి పోరాటం చేస్తుందన్న